ఆలయంలో చోరీ

వీర్నపల్లి, ఆగస్టు27: బాబాయ్ చెరువుతండా జగదాంబ ఆలయంలో సోమవారం రాత్రి దుండగులు హుండీ తాళాలు పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం ఆలయానికి వెళ్లిన తండావాసులు హుండీ తాళాలు పగలగొట్టి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్‌తో అక్కడికి చేరుకొని హుండీతోపాటు పరిసరాల ప్రాంతాల ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ అధికారి బాబు తెలిపారు.

ఆరోగ్య పరీక్షలు

ముస్తాబాద్, అగస్టు 27: మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో రక్తహీనత, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ, నేత్ర వైద్య నిపుణుడు జయప్రకాశ్, ఫార్మసిస్ట్ పవిత్ర, ఆశ కార్యకర్త లత, ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

ముస్తాబాద్, ఆగస్టు 27: పోతుగల్‌లో నిరుపేద కుటుంబానికి మహ్మద్ అంకుష్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మైనమ్మ యూత్ సభ్యులు మంగళవారం పరామర్శించారు. వారి వంతుగా బాధిత కుటుంబానికి రూ.10వేలు అందించారు. యూత్ సభ్యులకు బాధిత కుటుంబ సభ్యులు కృజ్ఞతలు తెలిపారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మొలిగె శంకరయ్య S/o. సాయిలు R/o. దమ్మన్నపేట గ్రామం , మేడిపల్లి మం॥ జగిత్యాల జిల్లా గారు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనాయిపల్లి-వేములవాడలో సర్వేనెం.186, ప్లాటు నెం.2, విస్తీర్ణం. 250.60 చ.గ.లలో గృహ నిర్మాణం చేయుటకు లోను నిమిత్తము LIC HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ మొలిగె శంకరయ్య గారు ఇట్టి ప్లాటును చింతకుంట లావణ్య W/o. సూర్య నారాయణ రాజు, R/o. పెద్దూరు గ్రామం, కడెం మం॥ నిర్మల్ జిల్లా గారి నుండి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం. 5817/2022 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిస్టర్ సేలీడ్ నెం. 1729/2010 గలది పోయినదని మొలిగె శంకరయ్య గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజు పై గాని, పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో LIC హౌజింగ్ ఫైనాన్స్ లి॥ కరీంనగర్ బ్రాంచ్ గారు ప్రొసీడుకాగలరు.

Sd/-సాన చంద్రమోహన్, అడ్వకేట్
(TS/138/1995)
ఫ్లాట్ నెం.303 శ్రీసాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్ సెల్: 9666077777/9141499999

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

CHANGE OF NAME

★I, ABDUL SHAMI, R/o. 3-65, Rudraram, Vemulavada, Rajanna Sircilla-505 402, in My Passport No. L4712785, My Father's Name is mentioned as MOHAMMED MAHABOOB ALI which is Changed to MAHABOOB ALI.
NT-334203

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

వేములవాడ: తెలంగాణ చౌక్ వద్ద నినదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ: రాజన్న సన్నిధిలో జాగృతి నాయకులు

కలెక్టరేట్: కట్టమైసమ్మకు మొక్కులు చెల్లిస్తున్న రవిగౌడ్, నాయకులు

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ మంజూరుపై హర్షం

సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మంగళవారం బెయిల్ మంజూరు కావడంతో జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి సంబురాలు జరుపుకొన్నారు. పలుచోట్ల నాయకులు ఆలయాల్లో పూజలు చేశారు. ఆలస్యమైనా.. న్యాయమే గెలిపించిందని వారు స్పష్టం చేశారు.

- వేములవాడ/సిరిసిల్ల రూరల్/ కలెక్టరేట్, ఆగస్టు 27

సిరిసిల్ల రూరల్: ఎమ్మెల్సీ కవిత ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎంపీపీ మానస, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ సరస్వతి, మహిళలు

● వేములవాడ పట్టణంలోని తెలంగాణచౌక్‌లో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి సంబురాలు జరుపుకొన్నారు. సుప్రీంకోర్టు ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి రామచందర్, గోలి మహేశ్, నాయకులు వెంగళ శ్రీకాంత్‌గౌడ్, ముద్రకోల వెంకటేశం, సలీం, చెప్యాల గణేశ్, అంబటి సంతోష్, పరశురాములు, అంజద్‌పాషా, మైలారం రాము, వాసాల శ్రీనివాస్, ప్రేమ్‌చారి, సందీప్, ఫర్వేజ్, దమ్మ భాస్కర్, రాకేశ్, తదితరులు ఉన్నారు. అలాగే తెలంగాణ జాగృతి నాయకులు మంగళవారం వేములవాడ రాజన్నను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ జాగృతి నాయకులు చిట్టిమల్ల అనంతరాములు, నాగేందర్‌రావు, రమణారావు చక్రధర్, తదితరులు ఉన్నారు.

● తంగళ్లపల్లి మండలంలో మాజీ ఎంపీపీ పడిగెల మానస మంగళవారం తన నివాసంలో ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, మహిళలతో కలిసి ఎమ్మెల్సీ కవిత ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అంతకు ముందు పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీకి బెయిల్ మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కోడం సంధ్యారాణి, మహిళా నాయకులు వనం లావణ్య, లలిత, సువర్ణ, పద్మ, చందన, జానాభాయి ఉన్నారు.

● సిరిసిల్ల పాత బస్టాండ్‌లోని కట్ట మైసమ్మకు బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు.. కుతంత్రాలు చేసినా.. చివరకు న్యాయమే గెలుస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టి శ్రీనివాస్, నాయకులు కోడం వెంకటేశ్, వావిలాల సాయి, శ్రీనివాస్, సాయి, రోహిత్‌సాయి, అరవింద్ ఉన్నారు.

బెయిల్ రావడం హర్షణీయం

ఇల్లంతకుంట, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడంతో మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బుర్ర సూర్యగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టినా .. ఎన్నాడూ బీఆర్ఎస్ శ్రేణులు భయపడలేదన్నారు. ఎన్నటికైనా నిజాయితీ గెలుస్తుందని స్పష్టం చేశారు. ఇక్కడ నాయకులు మాజీ ఉప సర్పంచ్ బుర్ర బాలకిషన్, యూత్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, కేటీఆర్ యువసేన మండల ఇన్‌చార్జి రాములు యాదవ్, నాయకులు మహేశ్, సమీర్, తిరుపతి, సతీశ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

అందరికీ రుణమాఫీ చేయాలని నేడు ధర్నా

వేములవాడ, ఆగస్టు 27: అర్హులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనున్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట రైతులతో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులందరికీ రుణాలు మాఫీ అయ్యేవరకు సీపీఐ పక్షాన పోరాటం చేస్తామని ప్రకటించారు. ధర్నా కార్యక్రమానికి రైతులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ నాయకులు పెంట శ్రీనివాస్, శీలం నర్సయ్య, పెంట గణేశ్, మల్లయ్య ఉన్నారు.

ఆర్థిక సాధికారత సాధించాలి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 27: మహిళలు ఆర్థిక సాధికారత సాధించే దిశగా అడుగులు వేయాలని నాబార్డ్ ఏజీఎం దిలీప్‌చంద్ర పేర్కొన్నారు. మంగళవారం మగ్గం శిక్షణ పొందిన మహిళలకు శిక్షణ సర్టిఫికెట్లు అందించారు. 20రోజుల పాటు భోజనం అందించి స్టైపెండ్ కూడా ఇచ్చినట్లు తెలిపారు. ఇక్కడ స్పందన సేవా సొసైటీ సీఈవో శోభారాణి, ట్రెయినీ టీచర్లు రేఖ, భవాని ఉన్నారు.

గంజాయి నేరస్తుడి రిమాండ్

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 27: వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచకు చెందిన వేముల సాయికృష్ణ హరిదాస్‌నగర్ శివారులో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అతడి వద్ద ఉన్న 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి మంగళవారం జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఇక్కడ ఎస్ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్, ఆగస్టు 27: ఇల్లంతకుంట మండలం కిష్టారావుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి లంబాడి శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులంతా కలెక్టరేట్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల టీసీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యదర్శులంతా ఆందోళన చేశారు. తర్వాత కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యా వలంటీర్లను నియమించాలి

తెలంగాణ చౌక్, ఆగస్టు 27: ప్రాథమిక పాఠశాలల్లో విద్యా వలంటీర్లను నియమించాలని పీర్టీయూ జిల్లా అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాస్ కోరారు. బుధవారం ఆయన పట్టణ పరిధిలోని పలు పాఠశాలల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ సత్తయ్య, శంకర్, జక్కని నవీన్, దేవదాస్, శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

చట్టం అందరికీ సమానమే

బోయినపల్లి, ఆగస్టు 27: చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుందని ఏఎస్ఐ మోతీరామ్ పేర్కొన్నారు. కస్తూర్బాగాంధీ, జడ్పీహెచ్ఎస్, మోడల్‌స్కూల్‌లో విద్యార్థులకు బాలల హక్కులు, గుడ్ టచ్-బాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఇక్కడ సీఎల్‌పీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ నిర్మలాదేవి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

రుణమాఫీ కానివారు రైతు వేదికలో సంప్రదించాలి

రుద్రంగి, ఆగస్టు 27: మండల పరిధిలో రుణమాఫీ కాని రైతులు రైతు వేదికలో సంప్రదించాలని ఏవో దుర్గారాజ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రుద్రంగిలో ఇప్పటి వరకు 3,048 మంది రైతులకు రుణాలు మాఫీ అయినట్లు తెలిపారు. రుణమాఫీకి ప్రభుత్వం చూపిన కటాఫ్ తేదీని పరిశీలించుకోవాలని సూచించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వీర్నపల్లి, ఆగస్టు27: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి మండల వైద్యాధికారి డా చిరంజీవి పేర్కొన్నారు. మండల కేంద్రంతోపాటు రంగంపేట, గర్జనపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. వీర్నపల్లిలో 41మందికి, రంగంపేటలో 33మందికి, గర్జనపల్లిలో 23మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందించారు. ఇక్కడ హెల్త్ సూపర్‌వైజర్ పద్మ, ఎంఎల్‌హెచ్‌పీ చైతన్య, ఏఎన్ఎంలు కీర్తి, మంజుల, ఇందిర, సుజాత, తదితరులు ఉన్నారు.

ఇండ్ల స్థలాలు కేటాయించాలి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 27: జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని జర్నలిస్టు సంఘం నాయకులు మంగళవారం తహసీల్దార్ రామచంద్రంకు వినతిపత్రం అందించారు. అర్హులందరికీ స్థలాలు ఇచ్చేలా చొరవ తీసుకుంటానని ఆయన హామీఇచ్చారు. ఇక్కడ జర్నలిస్టు సంఘం నాయకులు మజీద్, ముత్తయ్య ఉన్నారు.

మండపాల బాధ్యత నిర్వాహకులదే

- నిబంధనల మేరకు ఉత్సవాలు
- ఎస్పీ అఖిల్ మహాజన్
- గణేశ్, హిందూ ఉత్సవ కమిటీలతో సమావేశం

తెలంగాణ చౌక్: మండపాల నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

తెలంగాణ చౌక్, ఆగస్టు 27: గణేశ్ మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని.. నిబంధనల మేరకు ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కల్యాణ లక్ష్మి ఫంక్షన్‌లో సిరిసిల్ల పట్టణ పరిధిలోని గణేశ్, హిందూ ఉత్సవ కమిటీల సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఉత్సవాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మండపాల వద్ద మద్యం తాగడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది తరుచూ మండపాలను తనిఖీ చేస్తారని తెలిపారు. మండపాల వద్ద, నిమజ్జనం సమయంలో డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. గతేడాది నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పది మందిపై కేసు నమోదు చేశామన్నారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డీవో రమేశ్, మున్సిపల్ కమిషనర్ మీర్జాఫసత్ అలీబేగ్, డీపీవో వీరబుచ్చ య్య, సీఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్ ఉన్నారు.

మహాలింగేశ్వర గార్డెన్‌లో..

వేములవాడ, ఆగస్టు 27: పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్‌లో వేములవాడ సబ్ డివిజన్ స్థాయి గణేశ్ మండప నిర్వాహకులతో ఎస్పీ అఖిల్‌మహాజన్ మంగళవారం సమావేశమై, మాట్లాడారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ప్రతి మండపం వద్ద జాగ్రత్తలు పాటించాలన్నారు. వేడుకల్లో డీజేలకు అనుమతి లేదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి, అశోక్, అంజయ్య, రమేశ్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణకు సహకరించాలి

వేములవాడ రూరల్, ఆగస్టు 27: ఓటరు జాబితా సవరణకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆర్డీవో రాజేశ్వర్ కోరారు. మంగళవారం ఆయన వేములవాడ తహసీల్ కార్యాలయ ఆవరణలో ఆయా పార్టీల నాయకులతో సమావేశమై, మాట్లాడారు. ఓటర్ల నమోదు, మరణించిన వారి ఓట్ల తొలగింపు, ఓటరు కార్డులో సవరణ చేస్తున్నట్లు తెలిపారు. తుది ఓటరు జాబితాను వచ్చే ఏడాది జనవరి 6న ప్రకటిస్తామని వెల్లడించారు. ఇక్కడ నాయకులు నరేందర్, నిత్యానందరావు, రామస్వామిగౌడ్, రాములు, తహసీల్దార్ మహేశ్, ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ఆగస్టు 27: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల ఓటర్లు సవరణను సద్వినియోగం చేసుకోవాలని తసీల్దార్ భూపతి సూచించారు. తహసీల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేరు, ఇంటి పేరు, వయసు, ఇంటి నంబర్, తదితర వివరాలను సవరణ చేసుకోవడానికి అక్టోబర్ 18వరకు అవకాశం ఉందని చెప్పారు.

బస్సుల కోసం నిరీక్షణ

తిప్పాపూర్ బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

వేములవాడ రూరల్, ఆగస్టు 27: మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ బస్టాండ్‌లో బస్సుల కోసం ప్రయాణికులు నిరీక్షించారు. రాజన్న ఆలయానికి భక్తుల తాకిడితోపాటు ఇటీవల వచ్చిన సెలవులు ముగియడంతో ముఖ్యంగా వరంగల్, హైదరాబాద్, కామారెడ్డి, కరీంనగర్‌కు వైపు వెళ్లేందుకు చాలా మంది ప్రయాణికులు బస్టాండ్‌కు చేరుకున్నారు. సరిపోయేవన్నీ బస్సులు లేకపోవడంతో బస్టాండ్‌లో గంటల తరబడి వేచిచూశారు. చాల రూట్లలో తక్కువగా బస్సులు నడిపిస్తున్నారని వారు ఆరోపించారు. కాగా, డిపో మేనేజర్ వివరణ కోరగా, రోజువారి మాదిరిగానే బస్సులు నడుస్తున్నాయని, శ్రావణ మాసం సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉందని తెలిపారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

బోయినపల్లి, ఆగస్టు27: మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు రోజులపాటు ఆటల పోటీల నిర్వహించినట్లు ఇన్‌చార్జి మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు మంగళవారం తెలిపారు. నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

డీజే నిర్వాహకుల బైండోవర్

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 27: వినాయక ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని పలు గ్రామాల డీజే నిర్వాహకులను మంగళవారం తహసీల్ కార్యాలయంలో ముందస్తుగా బైండోవర్ చేశారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలిగేలా పెద్ద శబ్దాలతో డీజేలను ఏర్పాటు చేయకుండా లక్ష రూపాయల పూచీకత్తుతో బైండోవర్ చేసినట్లు తహసీల్దార్ రామచంద్రం తెలిపారు.

అర్ధాంతరంగా ఆగిపోయిన నిరుపేద గుండె

- అంతిమ సంస్కారాలకు చారిటబుల్ ట్రస్ట్ చేయూత

బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

వేములవాడ, ఆగస్టు 27: రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న కుటుంబ పెద్ద దిక్కు గుండె ఆగిపోయింది. కనీసం అంతిమ సంస్కారాలకు కూడా ఆర్థికంగా లేని ఆ కుటుంబానికి మానవతావాదులు చేయూతనందించారు. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని న్యూఅర్బన్ కాలనీకి చెందిన దండుగుల అశోక్(36) కూలి పని చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెనొప్పి రావడంతో దవాఖానకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతిచెందాడు. దహన సంస్కారాల కోసం మంగళవారం మృతదేహాన్ని వేములవాడకు తీసుకువచ్చారు. బాధిత కుటుంబానికి ఇల్లు కూడా లేకపోగా, దహన సంస్కారాలకు ఆర్థికంగా లేకపోవడంతో పట్టణంలోని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేశ్, రవికుమార్, రాజేందర్, శైలజతోపాటు మరికొందరు రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీవాసులు, బంధువులు కోరుతున్నారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 27: తంగళ్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మొదట ఒగ్గు కళాకారుల నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. తాడూరు చౌరస్తాలో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం ఎస్ఐ సుధాకర్ యాదవ సంఘ నేతలతో కలిసి ఉట్టికొట్టారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు మీరాల భాస్కర్‌యాదవ్, నాయకులు బండ నర్సయ్యయాదవ్, వీరవేని మల్లేశం యాదవ్, జిల్లా గౌరవాధ్యక్షుడు జగ్గాని మల్లేశంయాదవ్, మండలాధ్యక్షుడు గోగు మల్లేశంయాదవ్, బండి దేవేందర్‌యాదవ్, మందాటి తిరుపతియాదవ్, గోట్ల ఐలయ్యయాదవ్, ఆత్మకూరి చంటియాదవ్, మోతే మహేశ్‌యాదవ్, సందవేని మల్లేశంయాదవ్, అర్కుటి మహేశ్‌యాదవ్, తోట్ల రాములు, చెన్నవేని తిరుపతి, కొమురయ్యయాదవ్, లచ్చయ్య, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 27: మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ సనుగుల ఈశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

మానసిక ఒత్తిడికి గురికావద్దు

కోనరావుపేట, ఆగస్టు 27: విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని మానసిక వైద్యుడు ప్రవీణ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మానసిక ఒత్తిడి, భయం, ఆందోళనను దూరం చేసి ఆరోగ్యంగా ఉండేందుకు పలు సూచనలు చేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ కేదారేశ్వర్, మండల వైద్యాధికారి వేణుమాధవ్, అధ్యాపకులు భూమేశ్ ఉన్నారు.

ఎస్సారార్‌లో 18.19టీఎంసీలు నిల్వ

బోయినపల్లి, ఆగస్టు 27: మానువాడ శ్రీ రాజారాజేశ్వర జలాశయంలో మంగళవారం సాయంత్రం వరకు 27.54 టీఎంసీలకు గానూ 18.19టీఎంసీలు నిల్వ ఉన్నట్లు జలాశయం ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రీ పంప్‌హౌస్ నుంచి వరద కాలువ ద్వారా 10,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నదని తెలిపారు. అలాగే ప్రాజెక్టు ఐదు గేట్ల ద్వారా ఎల్ఎండీకి 17,970 క్యూసెక్కులు వదిలిపెట్టినట్లు చెప్పారు.

తప్పిపోయిన వృద్ధురాలి అప్పగింత

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 27: మండల కేంద్రానికి చెందిన లింగన్నపేట బాలవ్వ కొద్ది రోజులుగా మతిస్థిమితం కోల్పోయింది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో తిరుగుతుండగా, అంబర్‌పేట పోలీసులు వివరాలు తెలుసుకున్నారు. మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డికి ఆమె ఫొటోను పంపించగా, మండల కేంద్రానికి చెందినదిగా గుర్తించారు. వెంటనే బంధువులకు సమాచారం ఇచ్చి వృద్ధురాలిని అప్పగించారు.

ఆర్టీసీని విలీనం చేయాలని నిరసన

సిరిసిల్ల డిపో ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

కలెక్టరేట్, ఆగస్టు 27: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ ఎంప్లాయీస్ యూనియన్ కరీంనగర్ రీజినల్ సభ్యుడు పీ దేవయ్య, సిరిసిల్ల డిపో అధ్యక్షుడు సీహెచ్ బాణయ్య ఆధ్వర్యంలో సిరిసిల్ల డిపో ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు. ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఉదయం ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి డిపో గేటు ఎదుట నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించాలని, సిరిసిల్ల డిపోకు ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్, డిపో ఉపాధ్యక్షుడు వీ రవి, పీ బాబు, ఎం భూమయ్య, తిరుపతి, తదితరులు ఉన్నారు.

హామీలు అమలు చేయండి

- లేదంటే మంత్రి పొన్నం పర్యటనలో నిరసన తెలుపుతాం

కలెక్టరేట్, ఆగస్టు 27: పవర్‌లూ